తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
22 జనవరి 2025
పేజీలు : 08

# మల్టీలెవెల్ మార్కెటింగ్ మోసాలను గుర్తించండి

- **గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్ళవద్దు**
- **జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**భూపాలపల్లి, జనవరి 21 (జనం సాక్షి):** గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయని, వివిధ వస్తువులు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయనీ, ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దనీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఐపీఎస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని సైబర్ నేరగాళ్లు ఆశ చూపుతారని, ఆలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది ఎస్పి తెలిపారు. సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారనీ, సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో, సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి, మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తున్నారని, మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా మిగతా 2లో..

# అర్హులకే సంక్షేమ ఫలాలు

- **ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**ములుగు ప్రతినిధి, జనవరి 22(జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. మంగళవారం ములుగు మండలంలోని జీవింతరావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రం లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ తో కలసి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఇప్పటికే పలు పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం మరో నాలుగు పథకాలను ఈ నెల 26 నుండి అర్హులకు అందించడానికి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. గ్రామ సభలు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు నిజమైన అర్హులను గుర్తించడానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామసభల అనంతరం ఎంపిక చేసిన అర్హులపై ఎలాంటి అభ్యంతరాలను అధికారులకు తెలియజేయాలని, పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరమే సంబంధిత పథకాల అర్హులను ప్రకటించడం జరుగుతుందని స్పష్టం చేశారు. సాగు భూమి లేని వ్యవసాయ మిగతా 2లో..

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

- **బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేతా**

**బెల్లంపల్లి, జనవరి 21, (జనంసాక్షి) :** రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేతా అన్నారు. మంగళవారం ఆమె బెల్లంపల్లి పట్టణంలోని పలు వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే అనంతరం జాబితా వచ్చిందని, అట్టి జాబితాలో పేరు లేని అర్హులు మళ్ళీ దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని అన్నారు. రేషన్ కార్డు లేనివారు, రేషన్ కార్డులో కొత్త పేర్ల నమోదు. రేషన్ కార్డుల్లో మిగతా 2లో..



# పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు

- **సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ.**
- **ఎమ్మెల్యే , జిల్లాకలెక్టర్**



చిట్యాల జనవరి 21 (జనంసాక్షి )సంక్షేమ పథకాలు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి పారదర్శకంగా ఎంపిక చేసేందుకు ప్రజల సమక్షంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం చిట్యాల మండలం చల్లగరిగ, జూకల్ గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీకి ఈ నెల 16 నుండి 20వ తేది వరకు అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేశారని అట్టి జాబితాను ఫైనల్ చేయుటకు ప్రజల అభిప్రాయాలు సేకరణకు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రజల మధ్యలో ఎంపిక జరగాలని నిష్పక్షపాతంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పథకాల అమలులో భాగంగా 21 నుండి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో గ్రామస్తులను, ఇందిరమ్మ కమిటీలను భాగస్వాములను చేస్తున్నామని అన్నారు. ఏటా నియోజకవర్గానికి 3500 ఇళ్ళు ఇస్తున్నామని, ఇలా రానున్న నాలుగేళ్ల కాలంలో ప్రతి పేదవాని సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముందుగా ఉండటానికి గూడు లేని నిరుపేదలకు అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. జాబితాలో పేర్లు రాని అర్హులైనవారు గ్రామ సభల్లో కానీ ఎంపీడీవో కార్యాలయంలో కానీ దరఖాస్తులు ఇవ్వాలని అట్టి దరఖాస్తులను విచారణ నిర్వహించి వారికి సంక్షేమ కార్యక్రమాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని సూచించారు. పథకాలు అమలు అనేది నిరంతర ప్రక్రియ అని ప్రజలు సహకారం అందించాలని సూచించారు. గత పది సంవత్సరాలు కాలంలో ఒక రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ తమ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు మంజూరుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రానున్న ఉగాది నుండి సన్న బియ్యం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా ప్రభుత్వం చెల్లిస్తున్నదని బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రోజుకు 18 గంటలు పనిచేస్తున్నట్లు ఆయన వివరించారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందిస్తామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ధరణి ద్వారా జరిగిన తప్పులను సరి చేసేందుకు భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం అమలు తీసుకొచ్చిందని తద్వారా క్షేత్రస్థాయి విచారణలో గుర్తించిన అన్ని వ్యవసాయ భూములకు రైతు భరోసా చెల్లిస్తామని తెలిపారు. ఈ నూతన చట్టం ద్వారా వ్యవసాయ యోగ్యమైన భూములకు సంవత్సరానికి 12 వేలు చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం పనులను ప్రామాణికంగా తీసుకొని సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. గ్రామసభల్లో ప్రజలు తమ అభ్యంతరాలు తెలియజేయాలని ఆయన సూచించారు. పేద వర్గాలు మిగతా 2లో..



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

- **వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద**

**నల్లబెల్లి జనవరి 21 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా చూడాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం మండలంలోని అర్షనపెల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి సంక్షేమ పథకాలను ఆర్వత కలిగిన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. అర్వత కలిగి ఉండి పేరు రానట్లయితే ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు. వారు మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, తహసిల్దార్ ముప్పు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం



● బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్

నెరడిగొండ జనవరి21(జనంసాక్షి): క్రీడలతో మానసిక ఉల్లాసం తోపాటు శారీరక దృఢత్వాని కలిగిస్తుందని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. మంగళవారం రోజున మండలంలోని కుమారి గ్రామంలో జడ్పీఎస్ఎస్ పాఠశాలలో నిర్వహించిన సిఎం కప్ విజేతలకు బహుమతులు కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఎంత పెద్ద ఇబ్బందులు వచ్చిన ధైర్యంగా ఎదుర్కొంటారని,క్రీడలతో మానసిక ఉల్లాసం,శారీరక దృఢత్వం లభిస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని,రానున్న ఒలంపిక్ పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించడం జరుగుతుందని,సీఎం కప్ తో గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలికితీసి వారికి ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభలు విజయవంతం



● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, జనవరి 21 (జనం సాక్షి): మొదటిరోజు గ్రామసభలు నిర్వహణ, తదుపరి తేదీల్లో గ్రామసభలు నిర్వహణ తదితర అంశాలపై మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, వ్యవసాయ, మున్సిపల్, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితర అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపికకై మొదటి రోజు నిర్వహించిన 72 గ్రామసభలు విజయవంతంగా నిర్వహించడం పట్ల భాగస్వాములైన యంత్రాంగాన్ని, పాల్గొన్న ప్రజలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగిలిన మూడు రోజులు ఇదే స్ఫూర్తితో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ముందస్తు రూపొందించిన గ్రామసభల షెడ్యూల్ ప్రకారం పక్కాగా నిర్వహించాలని సూచించారు. గ్రామసభలు ప్రారంభానికి సందేశం చదివి వినిపించాలని ఆదేశించారు. గ్రామసభల్లో అర్హులైన వారి నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరణకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ గ్రామసభలు నిర్వహణ ద్వారా అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గ్రామసభలకు ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఆహ్వానించాలని సూచించారు. గ్రామసభలు నిర్వహణపై ఇక రోజు ముందుగానే టామ్ టామ్ ద్వారా విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. గ్రామసభలు నిర్వహణ సమాచారం ప్రతి ఒక్కరికీ తెలియాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, డిఆర్డీఓ నరేష్ , జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, గృహనిర్మాణ శాఖ పిడి లోకిలాల్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

## మల్టీలెవెల్ మార్కెటింగ్ మోసాలను గుర్తించండి

నడుపుతారనీ, భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారనీ ఎస్పి తెలిపారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని, ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలనీ, లేదంటే అమాయక ప్రజల డబ్బులు కొల్లగొడతారనీ, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయమని, గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయని, ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోతారని, ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దనీ, ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరూ వెళ్ళవద్దనీ, సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటనల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దనీ, మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, గాని జిల్లా సైబర్ సెల్ వాట్సప్ నెంబర్ ం918712658154 కు గాని, పోలీసు స్టేషన్లో గాని పిర్యాదు చేయాలని ఎస్పి కిరణ్ ఖరే కోరారు.

## రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

పేర్ల తొలగింపు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వం ప్రకటించిందని, అర్హులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అని ప్రజల శ్రేయస్సు కోసం ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు సూరం సంగీత బానేష్, అఫ్జర్, షేక్ అస్మా యూసుఫ్, నాయబ్ తహసీల్దార్, వార్డు ఆఫీసర్లు, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం- మీడియా బాధ్యతలు సెమినార్

మంచిర్యాల ప్రతినిధి జనవరి 21 (జనంసాక్షి) :టీయూడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యము- మీడియా బాధ్యతలు అనే అంశంపై సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు దేగ సత్యం, ప్రధాన కార్యదర్శి పింగిళి సంపత్ రెడ్డి, కోశాధికారి వంశీకృష్ణ లు ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సెమినార్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.

# అర్హులకే సంక్షేమ ఫలాలు

కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. సంబంధిత అధికారులు నిర్వహిస్తున్న గ్రామ సభలకు ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి కొమురయ్య, ఎంపీఓ రహీం పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు

చాలామంది ఉన్నారని రానున్న నాలుగు సంవత్సరాలు కాలంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అదే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేసి దేశంలో ఏ ప్రభుత్వం చేసినటువంటి సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రజలకు జవాబు దారితనంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 55 వేల ఉద్యోగాలు నియామకం చేశామని ఆయన తెలిపారు. ఇప్పటివరకు పట్టాదారు పాసుపుస్తకాలు లేని రైతులకు త్వరలోనే పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేస్తామని తద్వారా బ్యాంకు నుండి రుణాలు, రైతు భరోసా వంటి పథకాలు ద్వారా ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. పథకాలు అమలు అనేది నిరంతర ప్రక్రియనని ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదని ఏదైనా అభ్యంతరాలు ఉంటే దరఖాస్తులు ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హేమ, ఎంపీడీవో జయశ్రీ,మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి జిల్లా నాయకులు ముకిరాల మధువంశీకృష్ణ, ఒరం సమ్మయ్య, పంచాయితీ ప్రత్యేక అధికారు లు ,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ టెస్ట్‌కు ఎంపికైన గట్ల నర్సింగాపూర్ విద్యార్థి



భీమదేవరపల్లి, జనవరి 21 (జనం సాక్షి) : హనుమకొండ జిల్లా పింగిలి గవర్నమెంట్ ఉమెన్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జిల్లా స్థాయిలో తెలంగాణ ఒలంపియాడ్ ఇంగ్లీష్ టెస్ట్,జిల్లాస్థాయి ఎలక్యూషన్ పోటీలు ఘనంగా మంగళవారం నిర్వహించారు. 14 మండలాల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అందులో తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ స్టేట్ లెవెల్ పోటీకి అర్హత సాధించిన విద్యార్థిని భీమదేవరపల్లి మండల్ గట్ల నర్సింగాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుతున్న బొంతల సృజన 9వ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని స్టేట్ లెవెల్ పరీక్షకు అర్హత సాధించి, జిల్లా స్థాయిలో స్ట్రీమ్ వన్ విభాగం కింద ద్వితీయ బహుమతి అందుకున్నారు. బొంతల సృజన స్కూల్ స్థాయిలో, మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి అదేవిధంగా జిల్లాస్థాయిలో కూడా తెలంగాణ ఒలంపియాడ్ ఇంగ్లీష్ పరీక్షలో ద్వితీయ బహుమతి సాధించి రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ టెస్ట్ కు అర్హత సాధించినందుకు ఆమె చేసిన కృషిని, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు చేసిన సాధనను ఉపాధ్యాయులు అందరూ అభినందించారు. ఆమె బహుమతికి రావడానికి కారణమైనటువంటి ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు కామారపు శ్రీనివాసుని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అవధానుల భాగ్యలక్ష్మి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థిని సృజన తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# జాతీయ ఆహార భద్రత మిషన్ క్షేత్ర స్థాయి ప్రదర్శన




దస్తూరాబాద్ జనవరి 21 (జనంసాక్షి): జాతీయ ఆహార భద్రత మిషన్ పథకంలో భాగంగా మంగళవారం రైతులకు భాస్వరం కరగదీయు బ్యాక్టీరియా గురించి అవగాహన కల్పించామని వ్యవసాయ అధికారిణి మానస తెలిపారు. అలాగే రైతులకు పీఎస్‌బీని సరఫరా చేయటం జరిగిందని తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఈ జీవన ఎరువు యొక్క ముఖ్య లాభాల గురించి తెలుపుతూ భాస్వరం ఎరువులు పంటలకు వేసినప్పుడు వీటిలోని భాస్వరం వేసిన చోటు నుండి కదలక భూమిలో దాదాపు 60 శాతం మొక్కలు గ్రహించుటకు వీలు లేకుండా బంధింపబడి ఉంటుందని,పీఎస్‌బీ వేసినప్పుడు దీని యందు బాక్టీరియా కదిలేస్థితికి తెచ్చి మొక్కలకు అందిస్తుందని ఆమె అన్నారు. అన్ని పంటలకు వాడవచ్చునని, రెండు కిలోల పాడిని 100 కిలోల బాగా మాగిన పశువుల ఎరువులో కలిపి ఆఖరు దుక్కిలో తేమ ఉన్నప్పుడు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి జాడి తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- ఐదు నెలల్లో గణపురం మహిళా సమాఖ్య భవనం నిర్మిస్తాం
- రూ.50 లక్షల నిధులు కేటాయిస్తాం
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**గణపురం, జనవరి 21 (జనంసాక్షి):** మహిళల సంక్షేమానికిప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఐదు నెలల్లో గణపురం మహిళా సమాఖ్య భవనం నిర్మిస్తామని రూ.50 లక్షల నిధులు కేటాయించి అన్ని హంగులతో నిర్మిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం స్వర్ణ భారతి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో ఉన్నారని అందులో భాగంగా సోలార్ ప్లాంట్లను నిర్మించనున్నారని వాటి నిర్మాణంలో మహిళా సంఘాలకు అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్యే గండ్ర అన్నారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోని మహిళా సమాఖ్య భవనాన్ని రూ.50 లక్షల నిధులు కేటాయించి ఐదు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఓ గోవిందరావు, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్మ రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్,ఎండి చోటే మియా, దూడపాక శంకర్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్,ముత్యాల రాజయ్య, వడ్లకొండ నారాయణ,మోట పోతుల శివ శంకర్, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, స్వర్ణ భారతి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆడప విజయ,ఉపాధ్యక్షురాలు మామిడి సారలక్ష్మి, కార్యదర్శి బండ్ల కళావతి సహాయ కార్యదర్శిరేణుక, సీసీ లు ఇమామ్, ఇంకేషావలి బాబా, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధే నా లక్ష్యం

- 16 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన

**కౌన్సిలర్ కలాల శ్రీనివాస్**



**అదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి) :** విద్యానగర్ కాలనీ అభివృద్దే తన లక్ష్యం అని 43 వార్డు విద్యానగర్ కౌన్సిలర్ కలాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ నిధులతో 16 లక్షల రూపాయలతో కొత్తగా నిర్మించే సీసీ రోడ్డు పనులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని 43 వార్డు విద్యానగర్ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చెయ్యడమే తన కర్తవ్యం అన్నారు. కాలనీలో ఏ సమస్య లేకుండా కృషి చెయ్యడం జరుగుతుందన్నారు. కాలనీవాసులు ఎప్పుడు ఏ సమస్య వచ్చిన తన వద్దకు తీసుక వస్తే వాటిని పరిష్కరించేందుకు తన వంతుగా ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట కాలనీవాసులు K రాజేశ్వర్, భూమారెడ్డి, సత్తార్, మాజీ కౌన్సిలర్ సంజయ్. సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్‌ను పరిశీలించిన సూపర్ వైజర్ శ్రీలత



**ఖానాపూర్ రూరల్,(జనంసాక్షి):** ఖానాపూర్ మండలంలోని చామన్ పెల్లి ,భీర్నంది గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌ను ఖానాపూర్ స్రి శిశు సంక్షేమ శాఖ సూపర్ వైజర్ శ్రీలత మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆట పాట లతో విద్యను అందించాలని సూచించారు.ప్రతి అంగన్వాడీ సెంటర్ లో న్యూట్రిషన్ గార్డెన్ కిచెన్ గార్డెన్ ను ఏర్పాటు చేసుకోవాలని మరియు పోషన్ డిజిటల్ అప్‌లో లబ్దిదారుల పేర్లు నమోదు చేయాలని ఆమె అన్నారు సెంటర్ లో ఉన్న విద్యార్థుల ఎత్తు,బరువులు స్వయంగా సూపర్ వైజర్ శ్రీలత కొలిచారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన పథకాలు అర్హులందరికీ అందుతాయి

- ప్రజా పాలనలో భాగంగా గ్రామసభలు



**జనగామ ప్రతినిధి, జనవరి 21(జనంసాక్షి):** జనగామ మండలం శామీర్ పేట గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా గ్రామ సభ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని గ్రామ సభ ముఖ్య ఉద్దేశం ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో,ఇంచార్జి ఎంపీడీవో, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**బచ్చన్నపేట జనవరి 21 (జనంసాక్షి) :**మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు కాళ్ళ రవి తండ్రి కాళ్ళ రామయ్య, ఇటికలపల్లి గ్రామానికి చెందిన పార్టీ నాయకులు జెరిపోతుల అంజయ్య తల్లి బాలసిద్దవ్వ మరణించగా వారికి జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చడం మనోధాన్యాన్ని చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# శభాష్ శివకుమార్ గౌడ్

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**బచ్చన్నపేట జనవరి 21 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో వేసవికాలం వస్తున్న సందర్భంలో ప్రతి ఇంటికి ఒక వాటర్ క్యాన్ ఇస్తున్న సామాజిక వేత గ్రామ ఆపద్బాంధవుడు కోడూరు శివకుమార్ గౌడ్ చేస్తున్న సేవలు అభినందనీయమని శభాష్ శివకుమార్ గౌడ్ అని జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సేవలో భాగంగా మంగళవారం కొన్నే గ్రామంలో శివకుమార్ గౌడ్ చేపట్టిన ప్రతి ఇంటికి ఒక వాటర్ క్యాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కుల మత భేదాలు లేకుండా పేదింటి ఆడపడుచు పెళ్లిళ్లకు పుస్తె మట్టెలు. అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక సహాయం. గ్రామంలోని వృద్ధులకు చేతి కర్రలు. మృతుల అంత్యక్రియకులకు ఆర్థిక సహాయం చేస్తూ గ్రామ ఆపద్బాంధవుడుగ. మానవతావాదిగా పేరు తెచ్చుకున్న శివకుమార్ గౌడ్ ను గ్రామ ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇర్రి రమణారెడ్డి.బోడిగం చంద్రారెడ్డి. భావల్దా కృష్ణంరాజు. కొప్పురపు సిద్ధారెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వికాస్ ఐటిఐ కళాశాలపై చర్యలు తీసుకోవాలి



**బచ్చన్నపేట, జనవరి 21 (జనంసాక్షి) :**బచ్చన్నపేట మండల కేంద్రములో ఉన్న ప్రైవేట్ వికాస్ ఐటిఐ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి దండుగుల మురళి కృష్ణ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ మండల కమిటీ ఆధ్వర్యంలో వికాస్ ఐటిఐ కళాశాలను సందర్శన చేస్తే కళాశాల ఒక్క విద్యార్థి లేదని యాజమాన్యాన్ని అడిగితే వేరే కళాశాలలో ఉన్నారని చెప్పడం జరిగిందన్నారు.విద్యార్థులు లేకుండా లెక్చరర్ మాత్రం ఎందుకు ఉన్నారో అర్థం అవ్వడం లేదు అని దాదాపుగా 120 మంది విద్యార్థులు హాజరు పట్టిక ఏర్పాటు చేశారని తెలిపారు. దీన్నిబట్టి చూస్తే విద్యార్థులను మోసం చేస్తూ సర్టిఫికెట్లు అమ్ముకుంటున్నారని అర్థమవుతుందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షించి కళాశాలను సీల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక మండల అధ్యక్షుడు అల్వాల నిఖిల్ కుమార్, అఖిల్, నందు, పాల్గొన్నారు.

# ఇది ప్రజా ప్రభుత్వం

- నూకల బాల్ రెడ్డి



**బచ్చన్నపేట జనవరి 21 (జనంసాక్షి):** రాష్ట్రంలో పేదలకు సంబంధించిన ప్రజా సంక్షేమ పథకాలు గ్రామసభల ద్వారా నిర్ణయాలు తీసుకొని లబ్ధిదారునికి న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఆలింపురం. బసిరెడ్డిపల్లి. నాగిరెడ్డిపల్లి. సాల్వాపూర్. తమ్మడపల్లి గ్రామాలలో గ్రామసభలు సజావుగా జరిగాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## ఒంటి మామిడిపల్లిలో వేరుశనగ సాగుపై శిక్షణ



**వరంగల్ ఈస్ట్,(జనంసాక్షి) :** ఒంటిమామిడిపల్లి గ్రామంలో రైతులకు వేరుశనగ సాగుపై కెవికె మామునూరు వారు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ రాజన్న ప్రధాన శాస్త్రవేత్త మాట్లాడుతూ నూనె గింజ పంటల సామూహిక ప్రదర్శన క్షేత్రాల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత మిషన్‌లోని కృషిఒన్నతి యోజనలో భాగంగా కెవికె ద్వారా ఒంటిమామిడి పల్లిలోని 40 రైతులకు నూతన వంగడం విశిష్ట అధునాతన పరిజ్ఞానాన్ని అందించి ప్రోత్సాహాన్ని కలిగిస్తున్నామని తెలియజేశారు.డాక్టర్ సి.హెచ్.సౌమ్య సేద్య విభాగ శాస్త్రవేత్త వేరుశనగ యాజమాన పద్ధతులను రైతులకు వివరించి వేరుశనగ మొక్కల్లో ఊడలు దిగేదశలో ఎకరానికి 200 కేజీల జిప్సం ను వేసి మట్టిని ఎగదోయాలని సూచించారు.రైతుల వేరుశనగ క్షేత్రాలను శాస్త్రవేత్తలు సందర్శించారు.ఈ కార్యక్రమంలో రైతులు రాజిరెడ్డి, దిలీప్, రాజు, కేవీకే సిబ్బంది హర్ష, చందు, శుశ్రుత్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇల్లు ఇవ్వాలి

◆ **ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చౌదరిపల్లి సతీష్**



**లింగాల గణపురం, జనవరి 21, (జనంసాక్షి) :** ఇంటి స్థలం ఉండి అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇల్లు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు చౌదరిపల్లి సతీష్ ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 వరకు జరిగే గ్రామ సభల్లో ప్రజలంతా పాల్గొని ఇప్పుడున్న అనేక రకమైన సమస్యలను తెలి యజేయాలని, గ్రామ సభ అంటే గ్రామంలో జరిగే సమ స్యల గురించి తెలియజేయడానికి పెట్టుకునే సభ అని ప్రతి ఒక్కరూ హాజరై సమస్యలను తెలియజేయాలని అన్నారు. రాజకీయంగా కాకుండా గ్రామంలో ఉండే సమస్యల గురించి మాట్లాడీ సమస్యలకు పరిష్కారం ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతి ఒక్క పథకాలు ప్రతి ఒక్క పేదవాడికి అందాలని, అర్హు లైన వారు ఇంతవరకు పింఛన్లు కూడా తీసుకోవడం లేదని అధికారులు వెంటనే స్పందించి అర్హులైన వారికి పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు అందించాలనిఅన్నారు.ప్రజలు ఓటు వేసి గెలిపించింది ప్రజల సమస్యలను తీర్చడాని కి కానీ ఇప్పుడున్న నాయకులు ఓట్ల కోసమే పని చేస్తు న్నారని, ఇప్పుడున్న ఈ ప్రభుత్వం ఓట్లు వేసి గెలిపిం చినందుకు ప్రతి ఒక్క పేద వాడిని ఆదుకోవాలని అన్నారు.

# ప్రాథమిక ఆసుపత్రిని సందర్శించిన డిఎంహెచ్వో గోపాలరావు

◆ **ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్యులు పనిచేయాలి : డిఎంహెచ్వో గోపాలరావు**

**మంగపేట, జనవరి 21(జనంసాక్షి) :**మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు సందర్శించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం పొందాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అందించే వైద్యం విషయంలో ప్రభుత్వ వైద్యులు,సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. అలాకాకుండా వైద్యులు, వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యపు వైఖరి ప్రదర్శిస్తే తప్పకుండా తమపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలోనే గర్భిణీ స్త్రీలకు డెలివరీ జరిగేలా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రులలో మందులు, సిబ్బంది ఇతరత్రా కొరతలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో ఆర్ఎంపి వైద్యులు రోగులకు ఇష్టానుసారంగా వైద్యం అందించడం చట్టరీత్యా నేరమని అలా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



అనంతరం వారు ప్రాథమిక ఆసుపత్రి ఆవరణంలో వైద్య సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ డిప్యూటీ డిఎంహెచ్వో కోరం క్రాంతి కుమార్, జిల్లా క్షయవ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్, ఐటీడీఏ ప్రోగ్రాం మేనేజర్ మహేందర్. మంగపేట మెడికల్ ఆఫీసర్ (డిడిఓ) గౌతమ్, డాక్టర్ అఖిల, పల్లె దవాఖాన వైద్యులు గోపగాని తరుణ్ , చందా మనోజ్ కుమార్ , హెచ్ ఈ ఓ ఖాదర్ అబ్బాస్, సిహెచ్ఓ శారద, హెల్త్ సూపర్వైజర్ ముత్తమ్మ, ఏఎన్ఎమ్ లు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆరాధనతోనే అందరికీ సౌభాగ్యం

◆ **హనుమాన్ ఉపాసకులు రాములు స్వామీజీ**

**గణపురం, జనవరి 21 (జనంసాక్షి):** హనుమాన్ ఆరాధన ద్వారానే అందరికీ సకల సౌభాగ్యాలు కలుగుతాయని హనుమాన్ ఉపాసకులు గాదెపాక రాములు స్వామీజీ పేర్కొన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలోని దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయాన్ని వరంగల్ జిల్లా దుగ్గొండి మండ లంలోని ముద్దునూర్ గ్రామానికి చెందిన రాములు కాలి నడకన ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు గోవర్ధన వేణుగోపాలచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాములు మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం కాలినడకన అన్ని దేవాలయాలను సందర్శించడం జరుగుతుందన్నారు ప్రపంచ శాంతి కోసం తాము తెలం గాణ జిల్లాలోని దేవాలయాల్లో 24 గంటల పాటు హనుమాన్ చాలీసా పారాయణం జరుపుతున్నట్లు తెలిపారు. గత 2006లో దేశం సుభిక్షంగా ఉండాలని కోరుతూ 108 హనుమాన్ దేవాలయాల్లో విగ్రహాలకు, చందనంతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు జరిపి నట్లు



ఆయన తెలిపారు. అ లాగే గత ఏడాది జూన్ 12 నుండి జూలై వరకు మౌన దీక్ష చేపట్టినట్లు తాను ఖమ్మం, కరీంనగర్, వరం గ ల్ జిల్లాల్లోని హను మాన్ దేవాలయాల్లో ఆరాధనలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి నిత్యం భగవత్ ఆరాధన చేసి శాంతి మార్గంలో పయనించాలని ఆయన సూచించారు. కాలినడకన మరోసారి ఖమ్మం బయలుదేరి వెళ్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా అన్నారు.

# ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం

◆ **బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెనుమల్లు రామకృష్ణారెడ్డి**

**వాజేడు,(జనంసాక్షి) :**ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను మభ్య పెట్టేందుకు సన్నాహాలు చేస్తుందని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పెనుమల్లు రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కొంగాల, వాజేడు, ధర్మవరం, టేకులగూడెం గ్రామ పంచాయతీలలో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ పంచాయతీలలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు ప్రభుత్వం ఆరుగరెంటీలు అమలు చేయడం లేదని ఇంతవరకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని, తులం బంగారం ఇవ్వలేదని, రైతు భరోసా ఇంతవరకు జాడలేదని, అధికారులను ప్రశ్నించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మభ్యపెడుతూ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటై సంవత్సర కాలం పూర్తయిన కూడా ఎటువంటి సంక్షేమ పథకాలు



చేపట్టకుండా, ప్రస్తుతం ఉన్న పథకాలు కూడా ప్రజలకు అందకుండా నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలు గమనిస్తూనే ఉన్నారని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ప్రజలు అధైర్య పడద్దని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసే మోసాలపై నిరంతరం పోరాడుతూనే ఉంటానని అన్నారు.

# ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



**స్టేషన్ ఘన్పూర్, జనవరి 21 ,(జనంసాక్షి)** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానములో మకర సంక్రాంతి మంగళవారం పురస్కరించుకొని శ్రీ స్వామి వారికి అష్టదళ పాద పద్మారాధన పూజ,బంగారు పద్మాలతో అర్చకులు ఘనంగా నిర్వహించారు. దేవా లయ చైర్మన్, శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్ రావు -కిరణ్మయి దంపతులు 516 రూపాయలు చెల్లించి ప్రత్యేకపూజలు జరిపించుకున్నారు. ఈ అష్టదళ పాద పద్మారాధన పూజ కార్యక్ర మానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఉమ్మడివరంగల్ జిల్లా ఇంటలిజెన్స్ ఎస్పీ ఆర్ భాస్కర్ రావు, డిఎస్పి ఏ సత్యనారాయణ శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆలయ ధర్మకర్తలు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి, లక్ష్మీ ప్రసన్న, జూనియర్ అసి స్టెంట్ కే మోహన్, ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, గాదె రాజశేఖర్, కృష్ణ, మహేష్, వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు.ల

# ప్రభుత్వ పథకాల లబ్ధిదారులఎంపిక నిరంతర ప్రక్రియ




**స్టేషన్ ఘన్పూర్, జనవరి 21, (జనంసాక్షి)** :ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని రెవెన్యూ డివిజనల్ అధికారి డియస్ వెంకన్న, డిపిఓ స్వరూప రాణి అన్నారు. మండల పరిధిలోని మీదికొండ, కొత్తపల్లి, తదితర గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, గ్రామ సభలో రేషన్ కార్డులు, రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన లబ్ధిదారుల జాబితాను సభా సక్షములో చదివి వినిపించారు. సభనుద్దేశించి మీదికొండ గ్రామంలో ఆర్డిఓ వెంకన్న, కొత్తపల్లి గ్రామంలో డిపిఓ స్వరూప రాణి మాట్లాడుతూ ఎవరైనా అర్హులుగా ఉండి ఇట్టి జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెంద కుండా తక్షణమే ఒక ధరఖాస్తును సభా సమక్షములొ ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ నందు సమర్పిస్తే వాటి పరిష్కారానికి తగు చర్యలు చేపడుతామన్నారు. లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని జాబితాలో పేర్లు రాని అర్హులైన ప్రతి ఒక్కరూ మళ్లీదరఖాస్తు చేసు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దారు వెంకటేశ్వర్లు,ఆర్ఐ శ్రీకాంత్,ఎంపీఓ నర్సింగారావు, గ్రామపంచాయతీ కార్యదర్శులు నర్మదా, అశోక్ కుమార్, సంబంధిత అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జూనియర్ జాతియస్థాయి పోటిలకు ఆర్‌డిఎఫ్ విద్యార్థులు ఎంపిక




**పర్వతగిరి, జనవరి 21,(జనంసాక్షి) :**19 20.01.2025 రోజున రంగారెడ్డి కొల్లూరులో జరిగిన 44 వ ఎన్టిపి సి జూనియర్ విలువిద్య రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి.ఈ విలువిద్య పోటీలో భాగంగా 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ విభాగంలో ఆర్ డి ఎఫ్ అకాడమీ నుండి 4గురు విద్యార్థులు జాతియస్థాయికి ఎంపిక కావటం జరిగింది.రికర్వ్ విభాగంలో బాలుర విభాగం:బల్లె గంగ రాజు 1వ స్థానం లో,బాలికల విభాగం: ముంజాల స్ఫూర్తి 3వ స్థానం సామల నాగేశ్వరి 2వ స్థానం విజయం సాధించారు.ఇండియన్ రౌండ్ విభాగం:బాలుర విభాగం బాల్లె వినయ్ 4వ స్థానంలో విజయం సాధించారు. వీరూ 10.02.2025 నుండి 16.02.2025 వరకు కోల్కత్తాలో జరగబోయే జాతియస్థాయిలో పాల్గొంటున్నారు అని ఆర్‌డిఎఫ్ వనిత అచుత పాయి కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్, కోచ్ రేణు మండల్,వైస్ ప్రిన్సిపాల్ ఎ. రాజు అధ్యాపక బృందం అభినందనలు తెలుపారు.

# షురు అయిన వసూల్ రాజాలు

**బోథ్ జనవరి 21(జనంసాక్షి) :**మండలంలోని వివిధ గ్రామ పంచాయితీ లో వసూల్ రాజాలు షురువయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం నీరు పేదలకు అందించే ఇందిరమ్మ ఇళ్లు పక్కాగా అమలు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలు నియమించింది.గ్రామ సభలోనే ఇళ్లకు అర్హులను గుర్తిస్తారు అని తెలిసి కూడా కానీ దీన్ని కొందరు చోట మోట లీడర్లు ఆసరాగా తీసుకుని వసూళ్ల ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.. ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన పేదలను గుర్తించి మేము ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని లిస్టు పట్టుకొని ఇంటింటికీ తిరుగుతూ బేరం కుదుర్చుకుంటున్నారు.. కొందరు తెలిసి తెలియని అర్హులు వారి చేతిలో మోసపోతున్నారు. తరవాత చేతులెత్తేసి మాకు ఎటువంటి సంబంధం లేదు అనేవారు ఉంటారు దీనిలో బలయ్యేది మాత్రం పేదవారే,దీనిని ఉన్నంత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇందిరమ్మ ఇళ్ల అర్హులైన వారిని గుర్తించి గ్రామ సభలోనే అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య
- రైతుల సమస్యలు పరిష్కరించాలని దీక్ష



**స్టేషన్ ఘన్పూర్, జనవరి 21 , (జనంసాక్షి) :**ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి, మాజీఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆరోపించా రు. చిల్పూర్ మండల కేంద్రంలోని తహాసిల్దార్ కార్యాల యం వద్ద బీ ఆర్ ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యం లో రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ మండల ఇంచార్జ్, జనగామ జిల్లా దిశా కమిటీ మాజీ సభ్యుడు మాలోత్ రమేష్ నాయక్ అధ్యక్షతన నిరసన దీక్ష నిర్వహించబ డింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకు ద్రోహంచేసిందని,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేయడమే కాకుండా, వారి సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, రైతు రుణ మాఫీ పూర్తిగా అమలు చేయలేకపోవడం, వాగ్దా నాలను కేవలం ప్రచార హెూదాలో పరిమితం చేయడం కాంగ్రెస్ అసమర్థతకు నిదర్శనంగా నిలుస్తోందని ఆరో పించారు. రైతు భరోసా పథకం కింద రూ. 15 వేల రూపాయలు అందించాలనే తమ డిమాండ్‌ను తక్షణ మే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యలను పక్కదోవ పట్టించే కాంగ్రెస్ పార్టీ తీరుపై ప్రజలుగట్టిగా స్పందించాలని పిలుపునిచ్చారు.రైతు సమస్యలు పరిష్కారం కాకుండా ఉంటే, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరికి ప్రజలు తగిన జవాబు చెబుతారు అని అన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాత పనులను చూపిస్తూ తానే తెచ్చానని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. వెయ్యి కోట్లు తీసు కువచ్చానని చెప్పుకుంటున్న కడియం శ్రీహరి నియోజ కవర్గంలో ఒక్క శిలాఫలకం కూడా వేయలేదని అన్నా రు. ఉప ఎన్నికలు వస్తే కడియం ను ఓడించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే పూర్తి స్థాయిలో అమలు చేయాలని లేని ఎడల ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి కృష్ణారెడ్డి, నాయకులు ఆకుల కుమార్, కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, తాటికొండ సురేష్ కుమార్, సోమిరెడ్డి, మాలోతు రమే ష్ నాయక్, మాచర్ల గణేష్ గౌడ్, రాజన్ బాబు, రంగు హరీష్,చింత శీను,ఆకార అశోక్, విష్ణు,చిల్పూర్ మండ ల మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు,మహిళలు, యువకులు, సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుపై ఆసక్తి చూపాలి : రిటైర్డ్ ఐఏఎస్ ఆదిత్యనాథ్ దాస్




**మంగపేట, జనవరి 21(జనంసాక్షి) :**విద్యార్థులు చదువుపై ఆసక్తి చూపాలని విద్యార్థులు నిత్యం చదువుని కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుతూకోవాలని విద్యార్థి దశలో విద్యార్థులు వారు పెట్టుకున్న ఉన్నత లక్ష్యాలను చేరుకునే విధంగా చదువును కొనసాగించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ కలెక్టర్, ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఇరిగేషన్ ప్రస్తుత సలహాదారుడు ఆదిత్యనాథ్ దాస్ విద్యార్థులకు సూచించారు. మండలం కేంద్రంలోని వ్యవసాయ గోదాం ఆవరణంలో స్వచ్ఛంద సంస్థలు అయినటువంటి 100 ఫర్ 100 ఫౌండేషన్ వారి సహకారంతో నలిని ఫౌండేషన్ వ్యవస్థాపకులు విష్ణు కుమార్ శర్మ, రోటరీ క్లబ్ వరంగల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుమారస్వామి ల ఆధ్వర్యంలో మంగపేట, రాజుపేట, తిమ్మంపేట, కమలాపురం,మల్లూరు జెడ్పి పాఠశాలలకు చెందిన విద్యార్థినిలకు సుమారు ఆరు లక్షల రూపాయల విలువగల 100 సైకిల్ లను మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఏఎస్ ఆదిత్యనాథ్ దాస్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలకు సుదూర ప్రాంతాల నుండి విద్యను అభ్యసించడం కొరకు వస్తున్న సమయంలో ఆటోలు ఇతరత్రా వాహనాలు అందుబాటులో లేకపోవడం వలన చదువులకు దూరం కాకూడదు అనే ఉద్దేశంతో విద్యార్థినిలకు సైకిల్ లను అందించడం జరిగిందని వారు తెలిపారు. అలాగే విద్యార్థులు విద్యార్థి దశలో తా ము అనుకునే లక్ష్యాలను ఉన్నత చదువుల ద్వారా అందుకోవాలని సూచించారు. ముందుగా వారు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి వ్యవసాయ గోదాం వరకు వన్ కె రన్‌ను నిర్వహించి సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాల నుండి వచ్చినటువంటి విద్యార్థినిలు నృత్యాలను చేసి తమకున్న ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఐఏఎస్, ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి, తెలంగాణ ప్రస్తుత ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సలహాదారుడు, 100 ఫర్ 100 ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఆదిత్యనాథ్ దాస్ , నలిని ఫౌండేషన్ వ్యవస్థాపకులు విష్ణు కుమార్ శర్మ, రోటరీ ఫౌండే షన్ వరంగల్ క్లబ్ కుమారస్వామి ,మంగపేట మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక, ప్రోగ్రాం సమన్వయకర్త చందా భద్రయ్య , జడ్పీ హైస్కూల్ లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ ,బాలాజీ,సత్యనారాయణ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మద్దెల నాగేశ్వరరావు ,మాధురి దేవి, అనసూర్య, సునీత, వెంకటేశ్వర రెడ్డి, క్రాంతి, రాజు, నాగమణి, నాగమ్మ, నాగేందర్, నరేష్, నాలి రాంబా బు, వీర నారాయణ విద్యార్థిని ల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నార్కోటిక్ స్నైపర్ డాగ్‌తో ముమ్మరంగా పోలీస్‌ల తనిఖీలు





**గోవిందరావుపేట,(జనంసాక్షి) :**నార్కోటిక్ స్నైపర్ డాగ్‌తో మత్తు పదార్థాల గుర్తింపుకై విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఏ కమలాకర్ తెలిపారు. మంగళవారం మండల వ్యాప్త ంగా జిల్లా ఎస్పీ శబరిస్ ఐపీఎస్ సిఐ. జి రవీందర్ సూచ నల మేరకు పలు గ్రామాలలో మరియు జాతీయ రహదారి వెంట వాహనాలలో మత్తు పదార్థాలను తరలిస్తున్నారని సిబ్బందితో కలిసి నార్కోటిక్ స్నైపర్ డాగ్‌తో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. స్నైపర్ డాగ్స్ డ్రగ్స్‌నీ పేలుడు పదార్థాలను పసిగడతాయనీ,ప్రతి రోజూ విస్తృతంగా తనిఖీలు చేపడుతాం అన్నారు. యువత మత్తుకు బానిస కావద్దు డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే పోలీసుల లక్ష్యం.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. పోలీస్ సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ తో బస్టాండు , చౌరస్తా, కిరాణం షాప్, పరిసర ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ హత్యలు దోపి డీల చిక్కుముడులను విప్పడానికి గంజాయి డ్రగ్స్ ను, పేలుడు పదా ర్థాలను పసిగట్టి పట్టించడం జరుగుతుందన్నారు . ఇవి మామూలు డాగ్స్ కాదు. పోలీసుల అవసరాలకు తగ్గట్టు వీటిని ఉపయోగించడం జరుగుతుందన్నారు. నిత్యం ప్రతిరోజు మండలంలో విస్తృతంగా తని ఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిది ద్దడమే ఎస్పీ గారి ముఖ్య ఉద్దేశమని . డ్రగ్స్ ను నిర్మూలించడం లక్ష్య ంగా పోలీసుల ముఖ్య లక్ష్యం అన్నారు. గ్రామీణ ప్రాంత యువత ము త్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకో వద్దని యువతకు సూచించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన కారు

- ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు





**గణపురం, జనవరి21(జనంసాక్షి):** గణపురం మండలం చేల్పూర్ గ్రామంలో ప్రధాన రహదారి పెట్రోల్ బంకు సమీపంలో రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న లారీని కారు అతివేగంతో వచ్చి లారీని ఢీకొట్టడంతో కార్‌లో ఉన్న వ్యక్తికి తీవ్ర గాయా లైన సంఘటన మంగళవారం చెల్పూర్ లో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం మేడారం గ్రామానికి చెందిన నిఖిల్ తన కారులో భూపాల్ పల్లి వైపు వెళ్తుండగా అక్కడ ఆగి ఉన్న లారీని స్పీడ్‌తో వచ్చి ఢీకొనడంతో ఈ సంఘటన జరి గింది. వెంటనే గ్రామస్తులు గమనించి 108కు సమాచారం ఇవ్వడంతో ఈఎంటి రాజేందర్ పైలట్ ఎండి రషీద్ ఫాషా భూపాల్ పల్లి 100 పడకల ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం కి తరలించారు.

# గుడుంబా సావరాలపై దాడులు

- 10 లీటర్ల నాటు సారా స్వాధీనం, 1100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం
- ఇద్దరి పై కేసు నమోదు
- నర్సంపేట ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి



**చెన్నారావుపేట, జనవరి 21(జనంసాక్షి):** గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు మంగళవారం దాడులను నిర్వహించారు. చెన్నారావుపేట మండలంలోని జీడిగడ్డ తండా గ్రామంలో మంగళవారం ఎక్సైజ్ పోలీసులు గుడుంబా స్థావరాలుపై దాడులను నిర్వహించి 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని, 1100 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసినట్లు నర్సంపేట ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి తెలిపారు. అలాగే గుడుంబా తయారు చేసి అమ్మకాలు చేపడుతున్న మోహన్, సరిత అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎక్సైజ్ ఎస్ఐ శార్వాణి, వరంగల్ టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రమాదేవి, ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

**చెన్నారావుపేట, జనవరి 21 (జనంసాక్షి):** పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఇదే గ్రామానికి చెందిన కాసాని మల్లయ్య (59) గత కొన్ని రోజులుగా మానసికంగా ఇబ్బంది పడుతూ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈనెల 18న తన వ్యవసాయ భూమి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నర్సంపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఎంజీఎంకు తరలించారు ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు కాసాని రాజ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి తెలిపారు.

# కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లు

- భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ



**భూపాలపల్లి , జనవరి 21 (జనంసాక్షి):**మంగళవారం సాయంత్రం భూపాలపల్లి గ్రామీణ మండలం ఎస్.యం కొత్తపల్లి గ్రామ శివారులోని సోలిపేట తాటి వనం(కల్లు మండువా) వద్ద భూపాలపల్లి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 82 మంది కల్లు గీత కార్మికులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాటమయ్య రక్షణ కిట్లని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గౌడన్నలు తమ వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి కల్లు తీసే క్రమంలో ఆకస్మికంగా ప్రమాదాలు జరిగి చనిపోవడం, శాశ్వత వైకల్యానికి గురి కావడం జరుగుతుందని అన్నారు . ఇది గమనించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం దృష్టి సారించి, వారి భద్రత కొరకు సేఫ్టీ కిట్లను తయారు చేయించి వారి కుల దైవం అయిన కాటమయ్య పేరు పెట్టి కాటమయ్య రక్షణ కవచం పేరుతో గౌడన్నలకు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో ఒక్కో కిట్‌లో మొత్తం ఆరు పరికరాలు ఉంటాయని అన్నారు. తాడు, క్లిప్పులు, హ్యాండిల్స్, స్లింగ్ బ్యాగ్, లెగ్ లూప్ వంటివి వేర్వేరుగా ఉంటాయని తెలిపారు.

# బడి ఈడు పిల్లలు ఆడుతూ పాడుతూ అక్షరాలు నేర్వాలి



**స్టేషన్ ఘన్పూర్, జనవరి 21, (జనంసాక్షి) :**బడి ఈడు పిల్లలు ఆడుతూ పాడుతూ అక్షరాలు నేర్వాలని అప్పుడే సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యం నెరవే రుతుందని జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలో జరుగు తున్న బడిబ యటఉన్న పిల్లల గుర్తింపు కార్యక్రమాన్ని స్టేషన్ ఘనపూర్ గ్రామ ఆవాస ప్రాంతం హరిజన వాడలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మాని టరింగ్ అధికారి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది చిన్నా రులు వివిధ కారణాలతో పాఠశాలకు దూరం అవుతు న్నారనీ, వీరు బాల కార్మికు లుగా ఇతర పనులు చేస్తూ జీవితం గడుపుతున్నారనీ దీంతో వారి జీవితం అంధ కారంగా మారుతుండడంతోపాటు దేశ భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందనీ ఇలాంటిచిన్నారులకు ఆసరాగా నిలవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి సంవత్సరం విద్యాశాఖ ఆధ్వర్యంలో 6 నుండి 19 ఏండ్లలోపు ఉన్న వారు బడి బయట ఎంత మంది ఉన్నా రని దాని పై మండల విద్యాశాఖ సిబ్బందిచే సర్వే నిర్వహిస్తుం టారని, జనవరి 10 నుండి 25వ తేదీ వరకు సర్వే నిర్వహించాలని అన్నారు.క్షేత్రస్థాయిలో సిబ్బంది సర్వే చేస్తున్న క్రమంలో చదువుపై ఆసక్తి పెంచేందుకు చిన్నా రులకు వారి తల్లి దండ్రులకు అవగాహన కల్పి స్తున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య, ప్రధానోపాధ్యాయులు సంపత్, హరిజన వాడ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ, ఎంఆర్సి సిబ్బంది గిరి, వెంకటే శ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాబితాలో పేర్లు రానివారు హెల్ప్ డెస్క్‌లో దరఖాస్తు చేసుకోవాలి



**స్టేషన్ ఘన్పూర్, జనవరి 21, (జనంసాక్షి) :** మండలంలోని కొత్త పల్లి గ్రామంలోని గ్రామ పంచాయ తీ కార్యాలయం ముందు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిఓ నర్సింగా రావు, పంచాయతీ కార్యదర్శి నర్మదా, ఏఈఓ శ్రావణి ఆధ్వ ర్యంలో ప్రజా పాలన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం గ్రామ సభ కు హాజరైనారు. ఈ సందర్భంగా గ్రామ సభలో రేషన్ కార్డులు, రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు అర్హుల జాబి తాను పంచాయతీ కార్యదర్శి నర్మదా సభాసక్షములో చదివి వినిపించారు.సభను ఉద్దేశించి వారు మాట్లాడు తూ ఎవ రైనా అర్హులుగా ఉండి ఇట్టి జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందకుండా తక్షణమే ఒక ధరఖాస్తును సభా సమక్షములో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లో దరఖాస్తుచేసుకుంటే వాటి పరిష్కారా నికి తగు చర్యలు చేపడుతామ న్నారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు,అంగన్వాడీ టీచర్స్, ఇంది రమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొ న్నారు.

# సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా వుండాలి

◆ వైద్య సిబ్బందికి తగు సలహాలు,సూచనలు చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి







**వరంగల్ ఎంజీఎం, జనవరి 21(జనంసాక్షి):**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివ రావు వరంగల్ బస్తీ దావకాన గిరి ప్రసాద్ నగర్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రంగసాయిపేట ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేటలో పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవ లసిన సేవల గురి ంచి, సమయపాలన గురించి వివరించడం జరిగి నది. సాధారణంగా చలికాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలు ముక్కు కారడము, అస్తమ, శ్వాస కోస వ్యాధులు, హార్ట్ ఎటాక్స్ ,చర్మ సంబంధిత వ్యాధులు మొదలగునవి ఎక్కువగా వచ్చే అవకాశము ఉంటుంది. కాబట్టి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లలకు, వృ ద్ధులకు షెటర్స్, గ్లౌజెస్ ,దుప్పట్లు నిండుగా కపు కొని చలికి గురి కాకుండా ఉండాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్స లు అందించాలని కోరారు. ప్రజలు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని అన్నారు. మహిళా ఆరోగ్య క్లినిక్లు, ఆరోగ్య కేంద్రా లు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరారు. ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేటలో సూపర్డెంట్ డాక్టర్ రామ్మూర్తి మరియు సిబ్బందితో సమీక్షించి ప్రజలకు అందించవలసిన సేవల గురించి హాస్పి టల్ సిబ్బంది విధుల గురించి చర్చించి తగిన సేవ లు సమయానుకూలంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్మూర్తి సూపరింటె ండెంట్ వర్ధన్నపేట ,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మోహన్ సింగ్ ,ఏరియా హాస్పిటల్ వైద్యాధికా రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ,డెమో అనిల్ కుమార్, ఏరియా హాస్పిటల్, ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశ్నల వర్షం కురిపించారు



**బోథ్, జనవరి 21(జనంసాక్షి) :**కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలు తమ అసంతృప్తినీ వ్యక్తం చేస్తున్నారు ఈ నెల 26 నుంచి అమలు కానున్న పథకాల పై గ్రామ సభల్లో ఆరు గ్యారెంటీల అమలుపై అధికారులను ప్రజలు ఎక్కడిక్కడ నిలదీస్తు న్నారు.మండలంలోని కనుగుట్ట,సాకేర, సంగ్వి, గుర్రల్ తండ తదితరు గ్రామాల్లో ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల ఎంపిక కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ సభలు, వార్డు సభలు గందరగోళం మధ్య కొనసాగు త్నాయి.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయునున్న నాలుగు పథకాలకు గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ,లబ్దిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సభల్లో ప్రజలు,అధికారులు మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నది.రెండు లక్షల రుణమాఫీ కాలేదు.తులం బంగారం ఇవ్వలేదు.రైతు భరోసా ఇంత వరకు జాడలేదు అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.

# అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు

◆ చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి

◆ గ్రామాల్లో కొనసాగిన ప్రజాపాలన గ్రామసభలు



**చెన్నారావుపేట, జనవరి21(జనంసాక్షి):** అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ను అందించనున్నట్లు చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై మండలంలోని శంకరం తండా, సూర్యాపేట తండా, లింగగిరి, ధర్మ తండా, తిమ్మరాయిని పహాడ్ గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జాబితాలలో పేర్లు లేని లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని జాబితాలో పేర్లు నమోదు కాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నట్లయితే వాటిని పరిశీలించి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్లు చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి, జాటోతు మంజీలాల్, సృజన్ కుమార్, రణధీర్, గిర్దావర్ మమత, పంచాయతీ కార్యదర్శులు శ్యాం ప్రసాద్, మమత, ఉష, శ్యామ్, ప్రమీల, గ్రామ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్‌లో జిల్లా స్థాయి బహుమతి



**ఏటూరునాగారం,జనవరి 21(జనంసాక్షి) :**ఎల్టా-ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసి యేషన్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఇంగ్లిష్ ఒలంపియాడ్ ఉపాన్యాసం కాంపిటీషన్లో జడ్పీహెచ్ఎస్ రామన్న గూడెం పాఠశాలకు చెంది న కె సుష్మ శ్రీ 9వ తర గతి విద్యార్థిని రాత పరీ క్షలో తృతీయ బహుమతి సాధించడం జరిగింది, ఈ సందర్భంగా గైడ్ టీచర్ కోడి వెంకటేశ్వర్లు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్, మరియు విద్యార్థిని శుష్మశ్రీ లను పాఠశాల హెడ్ మాస్టర్ కొయ్యడ మల్లయ్య శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియచేశారు.



# రైల్వే సమస్యలు పరిష్కరించాలని వినతి



**బెల్లంపల్లి, జనవరి 21, (జనంసాక్షి) :**బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే సమస్య లను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సికింద్రాబాద్ రైల్వే జీఎం అజయ్ కుమార్ జైన్ కు వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా బెల్లంపల్లి అశోక్ నగర్ అండర్ బ్రిడ్జి నుంచి రాక పోకలను పునరుద్ధరించాలని కోరారు. అండర్ బ్రిడ్జి మూసివేయడం వల్ల పట్టణ ప్రజలు కాల్ టెక్స్ వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటు న్నారని, దూరాభారం అవుతుందని వివరించారు. దీనికి స్పందించిన జీఎం అజయ్ కుమార్ జైన్ అండర్ బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తామని అన్నారు. వెంటనే అధికారులతో మాట్లాడి అండర్ బ్రిడ్జి పునరుద్ధరణ కోసం చర్చించారు. ఎమ్మెల్యే వినోద్ సైతం మున్సిపల్ అధికారులతో మాట్లాడి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అండర్ బ్రిడ్జి సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యేకు పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, నాయకులు ఎండీ ఖాజా, చోటే, పోశం, సలీమ్, ఖాజా, నసీర్, జాఫర్, బద్రోద్దీన్, ఎండీ గౌస్ ఉన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభలు

**పెద్దవంగర, జనవరి 21(జనంసాక్షి) :**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి నాలుగు సంక్షేమ పథకాలను ఈనెల 26న లబ్ధిదారులకు ప్రభుత్వం అందించనుంది. అందులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం మండలంలోని ఆరు గ్రామాలలో మొదటి రోజు అధికారులు గ్రామసభలు నిర్వహించారు. మండలంలోని అవుతాపురం, ఎల్.బి తండా గ్రామసభలో తాసిల్దార్ మహేందర్, చిన్న వంగర గ్రామసభలో ఎంపీడీవో వేణుమాధవ్, బొమ్మకల్ కండియా తండాలో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఏవో స్వామి, పోచంపల్లిలో ఇరిగేషన్ ఏఏఈ రమ్య పాల్గొని లబ్ధిదారుల ఎంపిక చేశారు. లబ్ధిదారుల నుంచి నూతన దరఖాస్తుల స్వీకరించారు. పలుచోట్ల ప్రభుత్వం ప్రకటించిన ఆర్ గ్యారంటీలో పై ప్రజలు అధికారులను నిలదీశారు. నూతన రేషన్ కార్డ్స్ రాలేదని, తమ భూమి



ని శిఖంలో తొలగించి రైతు భరోసా రాకుండా చేశారని, తమకు రైతు రుణమాఫీ కాలేదని ప్రజలు అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో ఏఈఓలు యశస్విని, విశ్వశాంతి, రాజు, ఆర్ ఐ లస్కర్, అధికారులు యాకన్న, పర్వీన, సురేష్, సురేందర్, గ్రామస్తులు శ్రీనివాస్, హరీష్, వెంకన్న, రాజు మొదలగువారు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- అర్హులను ఎంపిక చేసేందుకు ప్రజల సమక్షంలో గ్రామసభలు నిర్వహణ
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**గణపురం ,జనవరి 21 (జనంసాక్షి):**గణపురం మండలం కర్కపల్లిలో గ్రామంలో మంగళవారంజరిగిన ప్రజాపాలన గ్రామసభలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీకి ఈ నెల 16 నుండి 20వ తేది వరకు అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేశారని అట్టి జాబితాను ఫైనల్ చేయుటకు ప్రజల అభిప్రాయాలు సేకరణకు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రజల. మధ్యలో ఎంపిక జరగాలని నిష్పక్షపాతంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పథకాల అమలులో భాగంగా 21 నుండి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో గ్రామస్తులను, ఇందిరమ్మ కమిటీలను భాగస్వాములను చేస్తున్నామని అన్నారు. ఏటా నియోజకవర్గానికి 35 00 ఇళ్ళు ఇస్తున్నామని, ఇలా రానున్న నాలుగేళ్ల కాలంలో ప్రతి పేద వాని సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ




ఇండ్లు నిర్మాణ కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు చిన్నయ్య, డాక్టర్ కుమారస్వామి,తాసిల్దార్ మధురకావి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో యల్ భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

- పరకాల మున్సిపల్ చైర్మన్

**పరకాల, జనవరి 21 (జనంసాక్షి):**ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ తెలిపారు. మంగళవారం రోజున పరకాల మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మొదటి రోజు ప్రజా పాలన ప్రభుత్వ పథకాల వార్డులు 5,6,7,8,18,19,20 సభలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. ఈ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చూస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. రేషన్ కార్డుల పేరులేని వాళ్ళు దరఖాస్తు చేసుకోవాలని వీరికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, ప్రజా పాలన ప్రభుత్వ దరఖాస్తులు స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, పరకాల మున్సిపల్ కమిషనర్ కే సుష్మ , కౌన్సిలర్స్ దామెర మొగిలి, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, గొర్రె స్రవంతి, ఏకు రాజు, పంచగిరి జయమ్మ,




పరకాల మున్సిపల్ కోఆప్షన్ మెంబర్స్ ఎండి షబ్బీర్ అలీ, కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పరకాల తహసిల్దార్ ఏ వెంకట భాస్కర్ , ఆర్ ఐ దామోదర్ , అగ్రికల్చర్ ఏఈఓ శైలజ , మున్సిపల్ ఆర్వో రఘు , మున్సిపల్ ఆర్ ఐ రవి , మెప్మా సతీష్ , హెల్త్ డిపార్ట్మెంట్ , ఆర్ పి, వార్డ్ ఆఫీసర్స్ వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జనంసాక్షి క్యాలెండర్లను ఆవిష్కరించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట, జనవరి 21 (జనంసాక్షి):** జనం సాక్షి నూతన సంవత్సరం క్యాలెండర్లను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం- 2025 క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాస్తవిక కథనాలతో జనం సాక్షి ప్రజాభిమానం పొందిందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తుందన్నారు. జనం సాక్షి దినపత్రికను ప్రతి ఒక్కరూ ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట సొసైటీ అధ్యక్షులు బొబ్బాల రమణారెడ్డి, చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, నర్సంపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, చెన్నారావుపేట కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, జనం సాక్షి వరంగల్



జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రావుల నరేందర్, నర్సంపేట ఆర్సి ఇన్చార్జి శీలం రమేష్, చెన్నారావుపేట విలేఖరి మహమ్మద్ అబ్దుల్ వహీద్, ఖానాపురం విలేఖరి వెంకటేశ్వర్లు, నల్లబెల్లి విలేఖరి రమేష్, నెక్కొండ విలేఖరి గన్ను కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**పెద్దవంగర, జనవరి 21(జనంసాక్షి):** కల్లుగీత కార్మిక సంఘం మండల నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆ సంఘం మండల అధ్యక్షుడు అనపురం రవి గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గీతా



కార్మికుల సమస్యలను పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. చెట్ల పెంపకానికి భూమి, కల్లు మార్కెట్, నీర ఉత్పత్తులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు సభ్యత్వం, గుర్తింపు కార్డులు, పెడింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మందపూరి సతీష్, అనపురం మల్లయ్య, అనపురం చంద్రమౌళి, బొమ్మెర వెంకన్న, అంజయ్య, మధార్, రాము, వెంకన్న, శంకరయ్య, రాము, కొండయ్య, రాజాలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినిలను అభినందించిన ఉపాధ్యాయులు

**మహదేవపూర్, జనవరి 21 (జనంసాక్షి):** ఆంగ్ల భాషలో వ్యాసరచన డిబేట్ ఉపన్యాస విభాగములో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల అశ్విత అనే తొమ్మిదవ తరగతి విద్యార్థిని జిల్లా స్థాయిలో జితేస్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందున మంగళవారం రోజున ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా



ప్రధానోపాధ్యాయులు బి.రాజిరెడ్డి. డిటిఎఫ్ జిల్లా కన్వీనర్ బి తిరుపతిరెడ్డి.మాట్లాడుతూ జిల్లాస్థాయిఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పదకొండు మండలాలలో ఎంపికైన విద్యార్థులకు జిల్లా స్థాయి ఆంగ్ల భాషలో వ్యాస రచన. డిబేట్. ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ఉపన్యాస విభాగంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మహాదేవపూర్ కుమారి ఆకుతోట అశ్విత అనే 9వ తరగతి విద్యార్థిని జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. అనిత. కవిత. గైడ్ టీచర్స్ వ్యవహరించారు. విద్యార్థినిని గైడ్ ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు.బి రాజిరెడ్డి. ఉపాధ్యాయులు. బి తిరుపతి రెడ్డి. మడక మధు.ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**మంగపేట, జనవరి 21 (జనంసాక్షి)** :ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన 2లక్షల 35వేల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ప్రజల కొరకు నిరంతరం శ్రమిస్తుందని నిరుపేదల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కి ంగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు



ముత్తినేని ఆదినారా యణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, తుడి భగవాన్ రెడ్డి, చాదా మల్లయ్య, పూజారి సురేందర్, హిదయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడి

**ఎడపల్లి,(జనంసాక్షి) :** ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఎడపల్లి నుండి ఎరాజ్ పల్లి వరకు తారు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట నిలబెట్టుకోవడం జరిగిందని ఎడపల్లి కాంగ్రెస్ నాయకులు, ఇబ్రహీ



ంపూర్ శివారు రైతులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రైతుల కష్టాన్ని గుర్తించిన మన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వెంటనే రోడ్డు వేయించడం జరుగుతున్నదని, ఈ సందర్భంగా రైతు బిడ్డ రైతు పక్షపాతి మన సుదర్శన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఇది ప్రజల పట్ల, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని మరోసారి రుజువు అయిందన్నారు.

# ఇంటి స్థలాలను గ్రామపంచాయతీలో నమోదు చేయాలి

◆ సోమ మల్లారెడ్డి సిపిఎం మండల కార్యదర్శి





**గోవిందరావుపేట,(జనంసాక్షి) :** పసర పంచాయతీ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ధర్నా కార్యక్రమం సుందరయ్య నగర్ లో ప్రజలు నివసిస్తున్న ఇంటి స్థలాలు గ్రామపంచాయతీలో నమోదు చేసి ఇంటి నెంబర్ ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ సుందరయ్య నగర్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో పేదలు వేసుకున్న ఇంటి స్థలాలకు పటా లు ఇవ్వాలంటు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పసర గ్రామపంచాయతీ కార్యదర్శి శ్వేతకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ నిరుపేదలు గత మూడు సంవత్సరాలుగా సుందరయ్య నగర్ లో ఇల్లు నిర్మించుకొని జీవిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ చట్టం ప్రకారం ప్రభుత్వ భూమిలో పేదలు నివాసం ఉంటే 12 నెలల్లో ఇంటి నెంబర్ ఇవ్వాల్సి ఉన్నదని తెలిపారు. కానీ నేటి వరకు పంచాయతీ అధికారులు ఇంటి నెంబర్ ఇవ్వటం లేదని అన్నారు. ఎప్పటికైనా అధికారులు వెంటనే ఇంటి నెంబర్ ఇచ్చి సుందరయ్య నగర్ కాలనీకి మంచినీరు రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోదిల చిట్టిబాబు, గొంది రాజేష్, తీగల ఆదిరెడ్డి, గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు, మండల కమిటీ సభ్యులు అంబాల మురళి, ముమ్మడి ఉపేంద్ర చారి, క్యాతం సూర్యనారాయణ, సప్పిడి ఆదిరెడ్డి జిట్టబోయిన రమేష్, మంచాల కవిత, కందుల రాజేశ్వరి, పల్లపు రాజు, గందు రాంబాబు, డి రామకృష్ణ, సంకినేని రాజేశ్వరి, పాయం శారద, మచ్చ సువర్ణ, ఎండి సిరాజ్ ,చిన్నపల్లి అశోక్, ఇలియాస్, సామ మహేష్ ,శ్రీరామోజు సువర్ణ ,కోయిల సులోచన, సామ సమ్మక్క పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

◆ కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి



**వరంగల్ ప్రతినిధి, జనవరి 21(జనంసాక్షి) :**గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి రవీందర్‌తో కలసి అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహించ నున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని, అగ్నిమాపక యంత్రాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. వరంగల్ ఆర్డీఓ వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ నెల 25 లోగా ప్రశంసా పత్రాలు సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ.. వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డీఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గురుకులాలలో ప్రవేశాలకై దరఖాస్తుల ఆహ్వానం

◆ ఎంజెపి పాఠశాల జిల్లా కన్వీనర్ వెంకటేశ్వర్లు

**భూపాలపల్లి, జనవరి 21 (జనంసాక్షి):**గురుకులాలలో ప్రవేశాలకై విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని భూపాలపల్లి జిల్లా ఎంజెపి పాఠశాలల కన్వీనర్ ఆలబోజు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలలో బాలికలకై లింగాల క్రాస్ రోడ్డు, మైలారం వద్ద రెండు పాఠశాలలు బాలురకై రేగొండ, కాటారం,మొగుళ్ళపల్లిలో మూడు పాఠశాలలు నడుస్తున్నాయని వీటిలో ఐదవ తరగతికి ప్రతి పాఠశాలకి 80 సీట్ల చొప్పున సీట్లు ఖాళీ ఉన్నట్లు ఆయన తెలిపారు.



వీటికి సంబంధించి ఫిబ్రవరి 1వ తారీకు లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఫిబ్రవరి 23వ తేదీన ప్రవేశ పరీక్ష అన్ని జిల్లా కేంద్రాలలో ఉంటుందన్నారు.ఐదవ తరగతిలో ప్రవేశానికై విద్యార్థులు ప్రస్తుతం నాలుగవ తరగతి చదువుతూ ఎస్సీ ఎస్టీ కులాల విద్యార్థులైతే సెప్టెంబరు 01-2012 నుండి ఆగస్టు 31-2016 లోపు ఇతర కులాల విద్యార్థులు అయితే సెప్టెంబర్ 01-2014 నుండి ఆగస్టు 31-2016 లోపు పుట్టి ఉండాలన్నారు.కుల నివాస ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో మీ దగ్గరలోని మీసేవ సెంటర్ కి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.గురుకులాలలో ఐదవ తరగతి నుండి డిగ్రీ వరకు ఇంగ్లీష్ మీడియంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే సైన్స్ ల్యాబ్ డిజిటల్ క్లాస్ రూమ్ ద్వారా విద్యాబోధన ఉచితంగా పాఠ్య పుస్తకాలు నోట్ బుక్ యూనిఫామ్స్ షూస్, కార్పెట్ బెడ్ షీట్ అందిస్తూ నాణ్యమైన రుచికరమైన శాఖ హార మాంసాహారాలతో భోజనం ప్రతి నెల బాలికలకు రూపాయలు175 నుండి 275,బాలురకు 150 నుండి 200 రూపాయల వరకు కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం అందిస్తుందని దీనిని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు వినియోగించుకోవాలని కోరారు.

# మండల కేంద్రంలో గ్రామ సభలు



**దస్తూరాబాద్ (జనంసాక్షి):** మండల కేంద్రంతో పాటు దేవునిగూడెం, మల్లాపూర్, గోండుగూడెం, రేవోజిపేట్ గ్రామాల్లో మంగళవారం గ్రామ సభలు ఏర్పాటు చేసామని ఎంపిడీఓ రమేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 4 సంక్షేమ పథకాలు గురించి అవగాహనా ఏర్పాటు చేసామని తెలిపారు. సంక్షేమ పథకాల్లో భాగంగా అర్హులైన వారందరికి ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు జరిగేలా ప్రణాళిక సిద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈటెల రాజేందర్ గారిని కలిసిన తొర్రూరు బీజేపీ శ్రేణులు



**తొర్రూరు టౌన్ ,జనవరి 21(జనంసాక్షి):** మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు, మాజీ మంత్రి,బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ గారిని ఈరోజు బీజేపీ తొర్రూరు శ్రేణులు శామీర్ పేట లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చూపించాలని, అత్యధిక స్థాయిలో బీజేపీ అభ్యర్థులను బరిలో నిలిపి వారి గెలుపు కోసం కృషి చేయాలని, అన్ని విధాలా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, నియోజకవర్గ సీనియర్ నాయకుడు గిరికత్తుల వెంకన్న,బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, బీజేపీ తొర్రూరు రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి దేవరకొండ విష్ణు వర్ధన్ చారి తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# బస్సు సౌకర్యం పునరుద్దరించాలని వినతి



**బెల్లంపల్లి, జనవరి 21, (జనంసాక్షి) :**బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలం గట్రా పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం పునరుద్దరించాలని కోరుతూ మంగళవారం బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అట్లపురం రమేష్ మంచిర్యాల డిపో మేనేజర్ జనార్ధన్ కు వినతిపత్రాన్ని అందజేశారు. గట్రా పల్లికి గత కొద్ది నెలలుగా బస్సు సౌకర్యం నిలిపివేశారని, దీనితో గట్రాపల్లి ప్రజలు దేవాపూర్ వరకు బస్సులో వెళ్లి అక్కడినుండి గట్రాపల్లికి కాలినడకన, ప్రైవేట్ వాహనాల్లో ప్రమాదకర పరిస్థితుల్లో గమ్యం చేరాల్సి వస్తుందని అన్నారు. వెంటనే రూట్ సర్వే చేపట్టి గట్రాపల్లికి బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన బిజెపి నాయకులు



**చింతలమానేపల్లి, జనవరి 20 (జనంసాక్షి) :** మండల కేంద్రానికి చెందిన ఏకారి మాధవి కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన బిజెపి నాయకులు బిజెపి మండల అధ్యక్షుడు డోకె రామన్న మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన ఏకారి మాధవి అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స తీసుకోగా ఎక్కువ మొత్తంలో ఖర్చు కాగా సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు సీఎంరిలీఫ్ ఫండ్ కు అప్లై చేయగా 33,000 చెక్కు మంజూరు అయ్యింది. ఈ చెక్కును లబ్ది దారుల ఇంటి వద్దకు వెళ్లి వారికి అందించాలని సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు చెప్పడంతో మాధవి భర్త బానయ్య కు చెక్కును అందించడం జరిగినది అందించిన వారిలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, మాజీ మండల అధ్యక్షులు రామగోని తిరుపతిగౌడ్, కారు, ఈశ్వర్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



బెల్లంపల్లి, జనవరి 21, (జనం సాక్షి)రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల జాబితాలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు వస్తాయని, జాబితాల పేర్లు రాలేదని, నిరుత్సాహం చెందకూడదని బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండల తహసీల్దార్ భోజన్న అన్నారు. కాశిపేట మండలంలోని పెద్దనపల్లి, కొండపూర్, బుగ్గగూడెం గ్రామంలో ప్రజా పాలన అర్హుల జాబితా గ్రామ సభ నిర్వహించారు. గ్రామ అర్హుల జాబితాను ప్రదర్శించారు. పేర్ల రాని రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేముల కృష్ణ, కార్యదర్శి క్రాంతి కుమార్, ఎంపీవో సద్దర్ అలీ, సంచాలకులు లక్ష్మి నారాయణ, జూనియర్ అసిస్టెంట్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

